బీసీల భవిష్యత్తు బీసీల చేతుల్లోనే..

'కాసాని'ని గెలిపించుకొని పాలనా శక్తిని చాటాలి

బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది బీఆర్ఎస్సేనంటున్న బీసీ నేతలు

బీసీలను మభ్యపెట్టడం ఇంకా సాగదని.. కాంగ్రెస్ వంటి ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చిందని బీసీ వర్గాలు తేల్చి చెబుతున్నాయి. ఎక్కడ బీసీ నిలబడినా గెలిపించే బాధ్యతను బీసీలు తీసుకోవాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది బీఆర్ఎస్సేనని.. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు. బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో బీసీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు దెబ్బ రుచి చూపించాలని పిలుపునిస్తున్నారు. బీసీల భవిష్యత్తు బీసీల చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచిస్తున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల బలాన్ని చాటుదామని పిలుపునిస్తున్నారు. లేకపోతే వచ్చే ఐదేండ్లు అగ్ర కులహంకారానికి తలొగ్గి పనిచేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ)

జ్ఞానేశ్వర్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు.. మన ప్రాంత అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. కుల మతాలు, పార్టీలకు అతీతంగా కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించుకోవాలి. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ జంపులు చేస్తూ ప్రజలను మోసం చేసే బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఎవరూ నమ్మరాదు. **- యూనుస్, తాండూరు**

బీసీల అభివృద్ధికై జ్ఞానేశ్వర్‌కు ఓటేయాలి

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి బీసీలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఇప్పటివరకు చేవెళ్లలో బీసీలకు ఎంపీ టికెట్ దక్కలేదు. కేసీఆర్ బీసీలను గుర్తించి బీసీల ముద్దబిడ్డ కాసానికి ఎంపీ అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉన్నది. కులమతాలకు అతీతంగా కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి.

- మోహన్, తాండూరు

బీసీల ఐక్యతను చాటుతాం

చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల బలం, ఐక్యతను చాటుతాం. కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న రెండు పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు. బీసీలందరం ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైనది. **- పెద్దోళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు**

జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి చేవెళ్ల అభ్యర్థి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బీసీల ఐక్యతను చాటుతాం. ఇదివరకు రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూసాయి. ఇప్పుడు అలా జరుగనివ్వం. బీసీలు ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.

- ఎదిరె రాములు, బీసీ సెల్ బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు

బడుగు, బలహీన వర్గాల గొంతుక కాసాని

బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రంజిత్‌రెడ్డి గెలిస్తే రాహుల్‌గాంధీ భజన చేస్తారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిస్తే మోదీ భజన చేస్తారు. బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి గొంతుక పార్లమెంటులో మోగాలంటే కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి. **- పి.అశోక్, వికారాబాద్**

బీసీల ముద్దు బిడ్డ కాసానిని గెలిపించాలి

బీసీల ముద్దు బిడ్డ, 93 బీసీ కులాలను ఏకం చేసి బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల ఎంపీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. కాసానిని గెలిపించుకుంటేనే తెలంగాణ రాష్ట్రం మనుగడ కొనసాగుతుంది. మన జ్ఞానేశ్వర్ గెలిస్తే చేవెళ్లలో ప్రజల సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నిస్తారు.

- డి.అశోక్, పట్లూర్, మర్పల్లి

ఐక్యంగా నిలబడతాం.. సత్తా చాటుతాం..

వెనుకబడిన వర్గాలంటే కేవలం రాజకీయ పక్షాలకు ఓటు బ్యాంకే కాదు. వారికీ ఆత్మాభిమానం ఉన్నది. పల్లకి మోసే సంప్రదాయానికి తెరదింపి రాజకీయంగా ముందడుగు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వటం మాపై ఉన్న అభిమానానికి నిదర్శనం.

- పరికి నిరంజన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు

కలిసికట్టుగా అహంకారానికి సమాధానం చెబుదాం

చేవెళ్ల నియోజకవర్గంలో బీసీ వర్గానికి బీఆర్ఎస్ మినహా ఇతర ఏ పార్టీ ప్రాధాన్యత ఇవ్వలేదు. రాజకీయానుభవం కలిగిన సీనియర్ నేత, బీసీ వర్గాల ప్రతినిధి కాసానికి టికెట్ ఇచ్చి వెనుకబడిన వర్గాల పట్ల బీఆర్ఎస్ తన చిత్తశుద్ధిని చాటుకున్నది. ఎన్నికల్లో కలిసికట్టుగా బీసీలంతా నిలిచి తమ ఐక్యత పట్ల అహంకారపూరితంగా మాట్లాడే పార్టీలకు, నేతలకు గట్టి సమాధానం చెబుతాం.

- వాలా హరీశ్‌రావు

బీసీల సత్తా చూపిస్తాం

చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చూపిస్తాం. బీసీలంతా ఒక్కటయ్యే మంచి అవకాశం వచ్చింది. బీసీలు చట్టసభల్లో ఉంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లను వాడుకొని గెలుపొందారు. బీసీలు ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా గెలిపించుకుందాం. **- గిరినందన్‌గౌడ్**

కాసాని గెలుపుతో బీసీలకు న్యాయం

బీసీలంతా ఏకమై చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నది. బీసీల గళం ఢిల్లీలో వినిపించాలంటే బీసీలను పార్టీలకు అతీతంగా గెలిపించుకోవాలి. చేవెళ్ల పార్లమెంట్ పరిధిపై కాసానికి అవగాహన ఉంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఒక బీసీ బిడ్డను గుర్తించి టికెట్ ఇవ్వడం సంతోషించదగ్గ విషయం.

- పబ్బు శ్రీనివాస్

జ్ఞానేశ్వర్‌ను బీసీలు గెలిపించాలి

బీసీల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలందరూ కలిసి గెలిపించాలి. గతంలో ఆయన బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారు. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగారు. ఉమ్మడి రంగారెడ్డిజిల్లా చైర్మన్‌గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జ్ఞానేశ్వర్. **- అమరేందర్, అత్తాపూర్**

మద్దతు కూడగట్టి కాసానిని గెలిపించుకుంటాం

జనరల్ స్థానమైనప్పటికీ చేవెళ్ల ఎంపీ సీటును బీసీ నేతకు బీఆర్ఎస్ కేటాయించడం హర్షణీయం. ఇంటింటికీ తిరిగి బీసీల మద్దతు కూడగట్టి ఆయనను గెలిపించుకుంటాం. బీసీ యువత 10 రోజులపాటు కష్టపడి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేయాలి. బీసీ ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చొరవ తీసుకుంటాం.

- అజయ్, హైదర్‌గూడ

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. బీఆర్ఎస్ అధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు అందుకునేలా మాజీ సీఎం కేసీఆర్ కృషిచేశారు. తెలంగాణ వాణిని ఢిల్లీలో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. అన్ని విధాలుగా అనుభవం ఉన్న కాసానిని ఎంపీగా గెలిపించాలి.

- దామోదర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, రాంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం

బీసీ నేతకు పట్టం కట్టాలి

చాలా కాలం తరువాత చేవెళ్ల నుంచి బీసీ నేతకు అవకాశం లభించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే బీసీ నేతను ఎన్నుకోవాలి. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- గండి లక్ష్మణ్, మాజీ సర్పంచ్, చాపలగూడెం, కులకచర్ల మండలం

కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

మన్సూరాబాద్, ఏప్రిల్ 29: మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా సోమవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి చంద్రపురికాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవనం ఆవరణలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగినరీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే మల్కాజిగిరి పార్లమెంటు పరిధిని దేశానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ పాల్గొన్నారు.

రాకేశ్‌కు ఉగాది ప్రతిభా పురస్కారం

హయత్‌నగర్, ఏప్రిల్ 29 : 2024 ఉగాదిని పురస్కరించుకుని స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి సహకారంతో సామాజిక సేవా విభాగంలో కవి, రచయిత, గాయకుడు, హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాకేశ్‌భవానీకి ఉగాది ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ప్రముఖ పోటీ పరీక్షల నిపుణుడు ఆకెళ్ల రాఘవేంద్ర, ప్రముఖ టెన్నిస్ కోచ్ గణేశ్ రామన్, యువ భారతి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ విశ్వనాథం, వైద్యులు డాక్టర్ హరికుమార్, డాక్టర్ ప్రతిమా రెడ్డి, రామలింగారెడ్డి, అంజిరెడ్డి, శేఖర్ బాబు బేగంపేటలోని ప్లాజా ప్రాంగణంలో అందజేసినట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మన్సూరాబాద్, ఏప్రిల్ 29: పుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, డీవీఎం కళాశాల వద్ద సోమవారం ఉదయం 8.20 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి (50) అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని అతడిని పరీక్షించగా మృతి చెందినట్లు గుర్తించారు. ఎండ వేడిమి తట్టుకోలేక మృతి చెందాడా లేక ఇతర ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోలీసులు ఉస్మానియా దవాఖానలోని మార్చురీకి తరలించారు. ఎవరైనా సంబంధీకులు ఉంటే ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు తెలియజేశారు

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు శివగౌని అంజలిగౌడ్

హయత్‌నగర్, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని పార్టీ హయత్‌నగర్ డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శివగౌని అంజలిగౌడ్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా అంజలిగౌడ్ ఆధ్వర్యంలో కమలానగర్, ఆటోసాయినగర్, హైకోర్టు కాలనీల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నేతలు యాదమ్మ, ఉమ, రజిత, రాధిక, స్వప్న, కళ, మాధవి పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

దెబ్బడగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ పార్టీకి ఎదురు లేదని మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోరుతూ, మండల పరిధిలోని దెబ్బడగూడ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్ రెడ్డితో కలిసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చోటు లేదని, కాంగ్రెస్, బీజేపీల నాయకులు మాయమాటలు నమ్మరని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ జంగయ్య, గణేశ్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, గుయ్యని సామయ్య, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి,ఎంపీటీసీ సురేశ్,బర్కం వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే మజ్లిస్ లక్ష్యం

అసదుద్దీన్ ఒవైసీకి ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 29:ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు పూర్తి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆజంపురా డివిజన్‌లోని గల్జార్ మసీదు, ఐజా స్కూల్, హాకీ గ్రౌండ్, బాస్కెట్ బాల్ గ్రౌండ్, ఫుట్ బాల్ గ్రౌండ్, సోహెబ్ లైబ్రరీ, అక్బర్ టవర్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ ఎంఐఎం పార్టీకి ప్రజల సంక్షేమమే ముఖ్యమని అన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.

కల్యాణ్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం

సైదాబాద్: హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి కొంపల్లె మాధవీలతకు ఓటువేసి గెలిపించాలని కోరుతూ సైదాబాద్ డివిజన్ పరిధిలోని కల్యాణ్‌నగర్, వీకే దాగే నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్, బీజేపీ నాయకులు యశ్వంత్, రవికుమార్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

ఆర్కేపురం, ఏప్రిల్ 29 : పీఎం నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి పట్టించుకోకుండా కార్పొరేటర్ కంపెనీలకు దోచిపెడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బండి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ విజయపురి కాలనీలో సోమవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బండి మధుసూదన్‌రావు, గట్ల రవీంద్ర ఆధ్వర్యంలో గడప గడపకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ దశాబ్దాలుగా తాము కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత, యాదవరెడ్డి, దుర్గ ప్రసాద్, ఏవి.రావు, ఆనంద్ కుమార్, గోపాల్‌రావు, నాగేశ్, సందీప్ తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

మలక్‌పేట, ఏప్రిల్ 29: దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని గడ్డిఅన్నారం చౌరస్తాలో ఏర్పాటుచేసిన మలక్‌పేట నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 40 ఏండ్ల ఎంఐఎం పాలనలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. పాతబస్తీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, అన్నివర్గాల ప్రజలను ఆదరిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఏకైక ప్రభుత్వం మోదీ ప్రభుత్వమన్నారు. బీజేపీ భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, అరుణ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని నమ్మి మోసపోవద్దు

కందుకూరు. ఏప్రిల్ 29 : బీజేపీని నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే అన్నారు. మండల పరిధిలోని దెబ్బడగూడ తండా నుంచి పలువురు గిరిజనులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి, క్రిష్ణ నాయక్, సురేశ్, క్రిష్ణ, వెంకటేశ్, ప్రభాకర్, సామ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

అభివృద్ధికి ఆమడదూరంలో పెట్టిన మజ్లిస్‌పార్టీని ప్రజలు ఓడిస్తారని హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొంపల్లె మాధవీలత అన్నారు. మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని అక్బర్‌బాగ్ డివిజన్‌లోని దయానంద్‌నగర్, ఆనంద్‌నగర్, పట్టన్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మజ్లిస్ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహ, అడ్వకేట్ రామారావు, మలక్‌పేట బీజేపీ కన్వీనర్ నవీన్‌రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కన్వీనర్ మంజులారెడ్డి పాల్గొన్నారు.

-సైదాబాద్, ఏప్రిల్ 29 :

పాతబస్తీ రూపురేఖలు మార్చేస్తా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీర్ వలీవుల్లాను ఆశీర్వదిస్తున్న మహిళ

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 29: హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ఆర్థికాభివృద్ధికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ వలీవుల్లా సమీర్ అన్నారు. సోమవారం మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని కమల్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీర్ వలీవుల్లా మాట్లాడుతూ హైదరాబాద్ లోని పాతబస్తీని మార్చడం పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించారన్నారు.

గెలిపించండి...అభివృద్ధి చేస్తా

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఏప్రిల్ 29: కాలనీల్లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధి జైపురికాలనీ, బ్లైండ్స్‌కాలనీ, నువ్వులబండ, ఫతుల్లాగూడ సర్వే నంబర్ 58లో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఆమె హాజరై ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కత్తుల రాంబాబు, జోగు రాములు, మంజులారెడ్డి, జైపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, పుష్పలీల, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

క్రాంతినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న అనితాదయాకర్‌రెడ్డి, బేర బాలకిషన్

ఆర్కేపురం, ఏప్రిల్ 29 : రాష్ట్రంలో బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదని మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలకిషన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయికృష్ణనగర్,క్రాంతినగర్, పంజాల అనిల్‌కుమార్, వికాస్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. మత రాజకీయాలు చేస్తున్న బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. శంకర్‌యాదవ్, ఆకుల అరవింద్ కుమార్, సుదర్శన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C - 1

(for candidate to publish in Newspaper, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **LAXMA REDDY RAGIDI H.No. 1-5-9/1, STREET No. 8, GREEN HILLS COLONY